# మనం ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్

శనివారం | 15 | జూలై | 2023 | పేజీలు : 8


# కొత్తగూడెం కలెక్టర్ బదిలీ

## ప్రియాంక ఆలా రాక : ఐటిడిఏ పిఓగా ప్రతీక్ జైన్
## ఖమ్మం స్థానిక సంస్థళల అదనపు కలెక్టర్‌గా అభిలాష అభినవ్



భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా ప్రియాంక ఆలా



భద్రాచలం ఐటిడిఏ పిఓగా ప్రతీక్ జైన్



ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా అభిలాష అభినవ్

**ఖమ్మం, జూలై 14(మనం బ్యూరో) :** భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాచలం ఐటిడిఏ పిఓ , ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బదిలీ అయ్యారు. భద్రాద్రి కలెక్టర్‌గా జీహెచ్ ఎంసీలో అదనపు కమిషనర్‌గా పని చేస్తున్న ప్రియాంక ఆలా రానున్నారు. రంగారెడ్డి అదనపు కలెక్టర్‌గా ఉన్న ప్రతీక్ జైన్ భద్రాచలం ఐటిడిఏ పిఓగా బదిలీ అయ్యారు. మహబూబాబాద్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ ఖమ్మం రానున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రెండేళ్ల నుండి పని చేస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఇటీవల కాలంలో పలు అంతర్జాతీయ అవార్డులు కూడా జిల్లాకు దక్కాయి. గోదావరి వరదల సమయంలో సమర్ధవంతంగా పని చేశారు. 1018 1018లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న అనుదీప్ 2021 మే 5న కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. రెండేళ్ల 45 రోజులు పని చేశారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. భద్రాచలం ఐటిడిఏ పిఓగా పని చేస్తున్న గౌతమ్ పోట్రు సెర్ప్ సిఇఓగా బదిలీ అయ్యారు. కల్లూరు ఆర్‌డిఓ సూర్యనారాయణ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శివాజీ రానున్నారు.

# కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్‌గా పొంగులేటి

## ఏఐసిసి ఉత్తర్వులు జారీ



**ఖమ్మం, జూలై 14(మనం బ్యూరో) :** కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ కో ఛైర్మన్‌గా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసిసి శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రచార కమిటీ ఛైర్మన్‌గా మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, కో ఛైర్మన్‌గా పొంగులేటిని నియమించింది. పొంగులేటి నియామకం పట్ల జిల్లా కాంగ్రెస్ 7లో..

# ఐటిసి పరిశ్రమ ఏజెన్సీకి వరం

## ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
## 8వ యూనిట్ ప్రజాభిప్రాయ సేకరణ సక్సెస్



**బూర్గంపాడు, జూలై 14( మనం న్యూస్ ) :** ఐటిసి పరిశ్రమ ఏజెన్సీకి వరమని ప్రభుత్వ విప్, పినపాక ఎంఎల్ఏ రేగా కాంతారావు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలోని భద్రాచలం పబ్లిక్ ప్లే గ్రౌండ్ నందు ఐటీసీ లిమిటెడ్ పిఎస్ పిడి భద్రాచలం యూనిటీ వద్ద కాగితం ,కాగితం బోర్డు కెపాసిటీని పెంచడానికి ప్రతిపాదిత మిల్లు విస్తీర్ణ 7లో..

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరగాలి

## కేసుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష



**ఖమ్మం, జూలై 13(మనం బ్యూరో) :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో అట్రాసిటీ కేసుల పురోగతిపై ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, వైరా, కల్లూరు సబ్ డివిజన్ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంటరానితనం, మూఢ నమ్మకాలు, అట్రాసిటీలపై చర్చకు కమిటీ సమావేశం ఒక మంచి వేదిక అని అన్నారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జ్ షీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలిపారు. సామాజిక బహిష్కరణలు విధిస్తూ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు ప్రభుత్వం 7లో..



# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై నిరసన

## తల్లాడలో భారీ ర్యాలీ – ఎంఎల్‌ఏ సండ్ర ధర్నా

**తల్లాడ, జూలై 14( మనం న్యూస్):** రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ తల్లాడ మండల కేంద్రంలో వినూత్న రీతిలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ రైతాంగానికి తక్షణం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు. సాగునీళ్ల కొరత.. ఎరువుల కొరత.. కరెంటు సమస్యల గురించి కండ్లకు కట్టేవిధంగా ఆర్థమయ్యేలా ఓ ట్రాక్టర్ పై ఒకవైపు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ.. మరోవైపు కాంగ్రెస్ దిష్టిబొమ్మను ఏర్పాటు చేశారు. నాడు కరెంటు కోతల వల్ల కరెంటు కోసం రాత్రి సమయాల్లో సైతం రైతులు పోలాల్లో గట్లపై ఏవిధంగా ఎదురుచూశారో పంట పొలాల్లో గుడిసెల్లో రాత్రి కరెంటు కష్టాలను ప్రతిబింబించేలా పంట పొలాల దగ్గర రైతు గుడిసె, లాంతరు లైటు, మంచాలు వేసుకొని రైతులు కరెంటు కోసం వేచి చూస్తున్నట్లు ట్రాక్టర్ ఫై గుడిసెను, ఆయిల్ ఇంజన్లు ఏర్పాటు చేసి రైతులు, బి.ఆర్.యస్ కార్యకర్తలు, నాయకుల సమక్షంలో 7లో..

# ఓటరు జాబితా పరిశీలన, మార్పులు చేర్పులు తొలగింపు ప్రక్రియ పూర్తి

## – జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 14 (మనంప్రతినిధి) :** ఓటరు జాబితా పరిశీలన , నూతన ఓటర్ల నమోదు , మార్పులు , చేర్పులు , తొలగింపు ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఇంటింటి సర్వే ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ తెలిపారు . శుక్రవారం హైదరాబాదు నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన పాల్గొన్నారు . అనంతరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు , నియోజకవర్గ కేంద్రాల తహసిల్దార్లతో ఇంటింటి సర్వే నిర్వహణ , రెండు ఫోటోలు ఓకేలా ఉన్నవి తొలగింపు , ఒకే ఇంట్లో ఆరు ఓటర్లు కంటే ఎక్కువ ఉన్నవి ఫారం 8 ద్వారా మార్పులు , చేర్పులు చేయుట , నమూనా ఓటింగ్ నిర్వహణ , పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు , గత సంవత్సరం జనవరి 5 నుండి ఈ సంవత్సరం జనవరి 5 మధ్యలో తొలగించిన ఓటర్లు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ మాట్లాడుతూ 5.1.2022 నుండి 5.2.2023 మధ్య కాలంలో తొలగించిన ఓటరు జాబితా విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ తహసిల్దార్లను ఆదేశించారు . శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7లో..

## దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలి



**తిరుమలాయపాలెం, జూలై 14 (మనం న్యూస్) :** మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో అర్హత కలిగిన దళితులందరికీ దళిత బంద్ ఇవ్వాలని కెవిపిఎస్ పాలేరు డివిజన్ నాయకులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు శుక్రవారం మండల పరిధిలోని కాకరవాయి ముజాయితీపురం జూపెడ పైనంపల్లి రఘునాధపాలెం రాజారం ఆయా గ్రామాల్లో దళిత కాలనీలో ఉన్న ప్రజా సమస్యలను తెలుసుకొని సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశంలో కేసీఆర్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఎస్సీ సబ్బులాన్ నిధులను ఎస్సీలకే ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాగటి సురేష్ నల్లగట్టు వీరస్వామి ధర్మపురి ముత్తయ్య మందుల చిరంజీవి మందుల పాపయ్య మందుల రవికుమార్ నల్లగట్టు అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం



**తిరుమలాయపాలెం, జూలై 14 (మనం న్యూస్) :** దళితులను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు యాతాకులు నాగేశ్వరరావు తెలిపారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కొప్పు బాషా పిలుపు మేరకు శుక్రవారం మండల పరిధిలో బచ్చోడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికీ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి బిఆర్ఎస్ ప్రభుత్వంగా మారిన దళితులకు అందీ అందని ద్రాక్ష వల్లే ప్రభుత్వ పథకాలు అందట్లేదని అన్నారు. వెంటనే ప్రతి దళితుడికి మూడు ఎకరాలు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే కెసిఆర్ తమ డిమాండ్స్ పట్ల ముందుకొచ్చి నెరవేర్చకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జి లింగరాజు, ఎన్ సతీష్, బిక్షం, జి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**మధిర, జూలై 14(మనం న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పిహెచ్సీ దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వి ఆధ్వర్యంలో చిలుకూరు జిపి కార్యాలయంలో సర్పంచ్ నిడమానూరు సంధ్యవంశీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. చిరువ్యాదులకు చికిత్సతో పాటు ప్రస్తుతం వర్షాకాలం లో సీజనల్ వ్యాదులపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. గ్రామంలో ఉన్న హైస్కూల్ లో పిల్లలకు నులి పురుగుల నివారణ, డీ వార్మింగ్ టాబ్లెట్ల ప్రాముఖ్యత గురించి హెచ్ఎం శంకర్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది లంకా కొండయ్య, ఎఎన్ఎమ్ భారతి , గ్రామ సెక్రటరీ మాధవి, ఆశ, సుధ ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐ వసంత్ కుమార్ కు బొబ్బిళ్ళపాటి శుభాకాంక్షలు

**మధిర,జూలై14(మనం న్యూస్):**మధిర నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన జాడోత్ వసంత్ కుమార్ ని భారత జాగృతి మధిర నియోజకవర్గ ఇంచార్జ్ బొబ్బిళ్ళపాటి బాబురావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీటీడీ ప్రసాదాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి మధిర మండల అధ్యక్షులు పగిడిపల్లి వినోద్, కోట రాకేష్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.




## చీమలపాడు ఘటన బాధితుడికి ఎస్ఐ పరామర్శ



**కారేపల్లి రూరల్, జూలై14 (మనం న్యూస్) ;** చీమలపాడు ఘటనలో ఒక కాలు పోగొట్టుకుని మరో కాలుకి ప్లాస్టిక్ సర్జరీ చేయించుకొని ఇంటి వద్ద చికిత్స తీసుకుంటున్న బాధితుడిని కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు శుక్రవారం మండల పరిధిలోని వెంకటియ్య తండా గ్రామంలో ఇంటికి వెళ్లి రవికుమార్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కృత్రిమకాలుతో త్వరలోనే అందరిలాగా తిరగాలని ఆకాంక్షించారు. పిల్లల చదువు విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా తన పరిధి మేరకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంట లంబాడిల ఐక్య వేదిక జిల్లా ఇన్చార్జి బాలు నాయక్, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలిః సిపిఎం

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 14(మనం న్యూస్) :** ఖమ్మం కార్పో రేషన్‌లోని 43వ డివిజన్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరికి శుక్రవారం వినతిపత్రం అందచేశారు. తమిళ్ సెంటర్లో వాటర్ ట్యాంకు క్లీన్ చేయడం లేదని, మిషన్ భగీరథ పంపులు రావడం లేదని, పైన చెట్లు బాగా విపరీతంగా పెరిగి దోమలు వస్తున్నాయని, కృష్ణవేణి లైన్ లో పంపు రిపేరింగ్ చేయాలని వినతిపత్రంలో కోరారు. అర్హులైన ఒంటరి మహిళ ,వితంతువు ,ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ పింఛన్లు వెంటనే ఇవ్వాలని సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ రావు డిమాండ్ చేశారు. స్థానికులతో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బుర్రి



శోభారాణి, సి.పి.ఎం 43వ డివిజన్ కార్యదర్శి వీరభద్రం, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎండి గౌస్, స్థానిక ప్రజలు , కృష్ణ, కృష్ణ వేణి ,మోహన్ రావు, ఝాన్సీ, జ్యోతి , సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల నిరసన

**కారేపల్లి, జూలై14 (మనం న్యూస్)** ;తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 9వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన నిరసన శిబిరంలో పంచాయతీ కార్మికులు తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కె నరేంద్ర మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, సమ్మెతో గ్రామాలు పారిశుధ్యం పనుల నిర్వహించక అస్తవ్యస్తంగా తయారయ్యాయి అన్నారు. కనీస వేతనం లేకుండా వెట్టి చాకిరి చేయిస్తున్న పంచాయతీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాల్సిన బాధ్యత



ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఎస్ నాగేశ్వరరావు, కార్యదర్శి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# కనీస వేతనాల జీఓలను సవరించి కొత్త జీవోలు ఇవ్వాలి

**– సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు**



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 14 (మనంప్రతినిధి ) :** గత 12 సంవత్సరాలుగా సవరణకు నోచుకోని షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాలజీవోలను సవరించి కొత్త జీవోలను ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు కనీస వేతనం 26,000గా నిర్ణయించి అమలు చేయాలని కోరారు షెడ్యూల్ పరిశ్రమల కార్మికుల కనీస వేతనాలు జీవోల కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి మధు మాట్లాడారు రాష్ట్రంలో 73 రకాల షెడ్యూల్ పరిశ్రమల్లో లక్షలాదిమంది కార్మికుల పనిచేస్తున్నారని వారికి వేతన సవరణ జరగలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించి దశాబ్ది కాలం గడిచిన ఆంధ్ర పాలకులు ఇచ్చిన కనీస వేతనాలు జీవోలే రాష్ట్రంలో అమలవుతున్నాయని ఇంతకంటే దుర్మార్గం మరొకటి ఉండదని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు పేర్కొన్నారు కొత్త జీవోలు రాణి కారణంగా రాష్ట్రంలో కార్మికులు కోట్ల రూపాయల వేతనాలను కోల్పోయారని పేర్కొన్నారు సిఐటియు పోరాటాల వల్ల ఐదు రంగాలకు సంబంధించిన జీవోలను సవరించి జీవో నెంబర్ 21, 22, 23 ,24,25లను ఇచ్చిందని ఈ అయిదు జీవోలను నేటికీ గజిట్ చేయలేదని ఫలితంగా జీవోలు కాగితాలకే పరిమితమయ్యే తప్ప అమలుకు నోచుకోవటం లేదని పేర్కొన్నారు. ఈ ఐదు జీవోలకు వెంటనే గెజిట్ చేయాలని డిమాండ్ చేశారు షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ చట్టబద్ధ సౌకర్యాలు ఏమి వర్తించట్లేదని వీటి అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఐటిసి ఐటిసి అనుబంధ పరిశ్రమలు నవభారత్ బి టి పి ఎస్ సింగరేణి హెవీ వాటర్ ప్లాంట్ సహా అనేక భారీ మధ్యతరహా చిన్న తరహా పరిశ్రమల్లో వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని వారందరికీ కనీస వేతనాలు జీవోలను సవరించాలని డిమాండ్ చేశారు జీవోలు సవరించిన యెడల రానున్న కాలంలో సమ్మెలకు పోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అన్ని రకాల జీవాలను సవరించి కొత్త వేతనాలు అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి ఐటిసి పిఎస్పిడీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పాషా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, ఐ టి సి పి ఎస్ పి డి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్థిక దోపిడీని అడ్డుకుందాం : వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వీరాస్వామి



**కొత్తగూడెం, జూలై 14(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థపై పెత్తనం చెలాయిస్తూ సంస్థ సొమ్మును, కార్మికుల కష్టార్జితాన్ని దోచుకుంటుందని, ఈ ఆర్థిక దోపిడీని అడ్డికోకుంటే మన సంస్థ దివాళా తీసే ప్రమాదం ఏర్పడుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కొత్తగూడెం ఏరియా కార్యదర్శి గానగళ్ల వీరాస్వామి పేర్కొన్నారు. స్థానిక శేషగిరిభవన్ గురువారం జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. వి కె ఓసి ప్రారంభం చేయకుండా సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు, తక్షణమే ఓసి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో కొత్తగూడెం ఏరియా ఎదుర్కోబోయే సమస్యలపై వివరిస్తూ కొత్తగూడెం ఏరియాను కాపాడుకోవడానికి ఏఐటియుసి సిద్ధంగా ఉందని తెలిపారు. 10సంవత్సరాల నుండి సింగరేణిలో అధికారంలో ఉన్న టిబిజికెయస్ గుర్తంపు సంఘంగా ఉండి సింగరేణి సంస్థను నాశనం చేయడానికే కంకణం కట్టుకొని తిరుగుతొంది అని ఆవేదన చెందినారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆర్థికదోపిడి వెంటనే ఆపి కార్మికుల కుటుంబాలని కాపాడాలని డిమాండ్ చేసారు. ఏదిఏమైనా సిగరేణి కాపాడే భాద్యతలో ఏఐటియుసి ముందు ఉంటుందని ఘంటాపథంగా తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు శేషయ్య, మల్లికార్జున్, కత్తెర రాములు తదితరులు పాల్గొన్నారు.

# మూడో విడత దళితబంధు 50 శాతం మాలలకు కేటాయించాలి

## – మాలమహానాడు డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 14 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గంలోని పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ నందు జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దళిత బందులో మాలలకు సమన్యాయం కావాలని శుక్రవారం ఒకరోజు నిరసన దీక్షా కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల రవీందర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దళిత బంధు పథకంలో మాలలకు ప్రాధాన్యత కల్పించి మూడో విడత దళిత బంధువు 50 శాతం మాలలకు కేటాయించాలని, రెండో విడత దళిత బందులో మాలలకు అన్యాయం జరిగిందని, మాలలకు దళిత బంధు పథకంలో న్యాయం జరిగే వరకూ ఈ పోరాటాలు ఆగవని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించి, మాయి మాకే పెట్టి, ఏదో దళితులకు ఉద్ధరిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం మాలలను దృష్టిలో ఉంచుకొని సమన్యాయం చేయాలని, లేదంటే మాలలు నమ్మితే ప్రాణం ఇస్తారు లేదంటే బొంద పెడతారని హెచ్చరించారు. కావున ఇకనైనా ప్రభుత్వం మేల్కొని మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది .నిరసన దీక్ష తదనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని తెలియజేసిన వివిధ రాజకీయ పార్టీల ,కుల సంఘాల నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గుడివాడ .రాము ,దాసరి. అశోక్ , కల్పన , రవి కిరణ్ , సంతోష్ కుమార్ , సంపత్ , ఓదెలు , బడుగు. భాస్కర్ రావు , రాజేష్ , విజయలక్ష్మి , రమాదేవి, స్వర్ణలత, నరేందర్ ,మోహన్ రావు , రామస్వామి, సతీష్ , మోహన్ ,మూర్తి , సోమరాజు ,కార్తీక్ ,ప్రవీణ్, కిరణ్, సోను ,దేవా నాయకులు పాల్గొన్నారు.

# విభజించి పాలిస్తున్న కెసిఆర్ ను గద్దె దింపాలి

## – బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) – మాలమహానాడు ధర్నాకు బిజెపి మద్దతు



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 14 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో దళిత బంధు సమాన వాట అమలుకై వర్తింపజేయాలని శుక్రవారం దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈరోజు తెలంగాణలో కులాల మధ్య చిచ్చుపెట్టి, విభజించి పాలిస్తున్న కెసిఆర్ ను గద్దె దింపాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం అసలు బాసిన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఈరోజు కులాల మధ్య బేధాలను సృష్టిస్తూ అనేక పేచీ లతో ముడిబెడుతూ ఇచ్చే పథకాలకు అనేక రకాలుగా కులాల మధ్య తేడాలు చూపిస్తూ, ఈనాడు తెలంగాణలో పరిపాలన చేస్తున్న కేసీఆర్ ఆ వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదని తెలియపరిచారు. దళిత బంధు ఇచ్చే పది లక్షలకు తూతూ మంత్రంగా జిల్లాలో కొంతమందికే ఇస్తూ, రానివారు ఎంతోమంది కుటుంబాలు ఇబ్బంది పడుతూ ఆఫీసుల చుట్టూ తిరిగినప్పటికీ వారికి రాక నిరాశ చెందినారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ టి నరేంద్రబాబు, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అగర్వాల్, సుద్దాల శంకర్, పట్టణ యువ మోర్చా అధ్యక్షులు హరిహరన్ పాల్గొన్నారు.

# చదువు ద్వారానే ఉన్నత శిఖరాలు

## -- పేద విద్యార్థులకు 2 లక్షల విలువైన బ్యాగులు, పుస్తకాలు వితరణ
## -- మానవత్వం చాటుకున్న బొడ్డు సత్యనారాయణ



**ఖమ్మం, జూలై 14(మనం న్యూస్):** చదువు ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని బొడ్డు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం రఘునాధపాలెం మండలం దానవాయిగూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి లకు చెందిన 170 మంది విద్యార్థులకు రెండు లక్షల రూపాయల విలువగల స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, టై, బెల్టులు, పలకలను అదే గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ వితరణగా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ.. జీవితాలను మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలకు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బొడ్డు సత్యనారాయణను ఎంఈఓ ఎం శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా టీవీ రమణ తన తండ్రి జంగయ్య జ్ఞాపకార్థం స్మార్ట్ టీవీని, దోమల రవి సౌండ్ సిస్టంను, టీచర్ వెంకటలక్ష్మి తన తండ్రి జ్ఞాపకార్థం ప్రింటర్ ను పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లలిత రాణి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ నాగమణి, మండల విద్యాశాఖాధికారి ఎం శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్రమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఇళ్ల స్థలం ఉన్నవారికి గృహలక్ష్మిపథకంలో 5లక్షలు ఇవ్వాలి



**వైరా, జూలై 14(మనం న్యూస్) :** వైరా మండలం పాలడుగు గ్రామంలో సిపిఎం మండల కమ్మిటి ఆద్వర్యంలో సర్వేచేయగా ఇల్లు ఇల్ల స్థలాలు లేనివారు ఉన్నారని తమ దృష్టికి వచ్చిందని సిపిఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు పేర్కొనానరు. ఇళ్లస్థలాలు లేని వారికి వెంటనే ఇవ్వాలని, స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పదకం కింద 5 లక్షలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నావకులు షేక్ అబ్దుల్ రహ్మాన్, విసి సత్యనారాయణ, షేక్ రహిన, మజీద్, బి పాతిమ తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ కార్మికులకు రైతుసంఘం సంఘీభావం



**బోనకల్, జూలై 14(మనం న్యూస్) :** 9వ రోజు కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల దీక్షను శుక్రవారం జిల్లా రైతు సంఘం నాయకులు సందర్శించి సంఘీభావం తెలియజేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదిలేని రమేష్, బొంతు రాంబాబు మాట్లాడుతూ న్యాయమైన పంచాయతీ కార్మికుల డిమాండ్స్ ని వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం ఇన్ని రోజులు తాత్సారం చేయకూడదని ,మరికొన్ని రోజులు సమ్మె కొనసాగితే గ్రామాలన్నీ కంపుకొడతాయని, అక్కడ వరకు రాకుండా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు, ఎంపీపీ కంకణాలసౌభాగ్యం,జడ్పిటిసి సుధీర్ బాబు ఎంపిటీసీలు జొన్నలగడ్డ సునీత, కందిమల్ల రాధ, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఏడు నూతల లక్ష్మణరావు,నోముల పుల్లయ్య, గుగులోతు పంతు, ఉమ, బంధం శ్రీనివాస్, పిల్లలమర్రి అప్పారావు, కందికొండ శ్రీను,దొప్ప కొరివి ,కిలారు సురేష్ ,తుళ్లూరు రమేష్, శాఖ కార్యదర్శి బండి శ్రీను,డాక్టర్ గోపి,హరికిషన్ రావు, దొండపాటి సత్యం,తాళ్లూరి బాబు , ఏసు పోగు బాబు ఉన్నారు

# పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

**కారేపల్లి రూరల్, జూలై14 (మనం న్యూస్) :** పురుగు మందు తాగి చికిత్స తీసుకుంటున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని సూర్య తండా గ్రామానికి చెందిన మాలోత్ సందీప్(25) గత నాలుగు రోజులు క్రితం పురుగు మందు తాగాడు గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన కారేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీసుకొని వచ్చారు. ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం వైద్యశాలకు తరలించగా నాలుగు రోజులుగా చికిత్స తీసుకుంటూ శుక్రవారం మృతి చెందాడు. కారేపల్లి నుండి ఇల్లందు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న సందీప్ మృతి చెందడంతో ఆటో యూనియన్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. యూనియన్ అధ్యక్షుడు షేక్ పాషా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి సందీప్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగేష్, మనూ, చిన్న, జిత్త నాయక్, కిషోర్, రాజ్ కోటి, అశోక్, రఫీ, జైత్రం, హైమత్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్లారంగారావు సంఘీభావం



**వైరా, జూలై 14(మనం న్యూస్) :** వైరా లో గత పది రోజుల నుండి సమ్మె చేస్తున్న పంచాయితీ కార్మికులకు టిపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అలాగే పంచాయతీ కార్మికులకు 19,000 రూ.గౌరవ వేతనం ఇవ్వాలని అలాగే పంచాయతీ కార్మికులకు ప్రతి నెల టైం కు వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు రావాల్సిన పాత బకాయిలను చెల్లించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన వారికి అండగా నిలబడి పోరాటం చేస్తామనానరు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాలుగు నెలల్లో అధికారంలోకి రాగానే పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల నాగరాజు కట్ల సంతోష్ వెంపటి రంగా కట్ల శ్రీకాంత్ రేచర్ల రామారావు గుత్తికొండ వీరబాబు రేచర్ల నాగేశ్వరరావు యామాల కిరణ్ రేచర్ల పుల్లయ్య పాణేం భాస్కర్ రేచర్ల విశ్వనాథం వినోద్ కోటిరెడ్డి గుడిమల్ల జ్ఞాన రత్నం వైరా మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నరు

# రైతుసంఘం ఆధ్వర్యంలో రైతుల ధర్నా




**బోనకల్, జూలై 14(మనం న్యూస్) :** మండల రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చేముందు వాగ్దానం చేసిన లక్ష రూపాయల రుణమాఫీని ఇంతవరకు చేయలేదని, మొక్కజొన్న పంట నష్టపరిహారాన్ని చెల్లించడంలో అనేక అవకతవకలు జరిగాయని నిజంగా నష్టపోయిన రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వలేదని, మండల వ్యవసాయ అధికారులు మరోసారి సర్వే చేసి వాస్తవంగా నష్టపోయిన వారికి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింతలచెరువు కోటేశ్వరావు,దొండపాటి నాగేశ్వరావు, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం,కళ్యాణపు శ్రీనివాస్,బత్తిన రాంబాబు, గుడ్దూరి వెంకట నరసయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, నల్లమోతు నాగేశ్వరావు గుగులోతు పంతు,బానోతు నాగేశ్వరావు,నోముల పుల్లయ్య,బంధం శ్రీనివాస్,జొన్నలగడ్డ సునీత, కిలారు సురేష్ కందిమల్ల రాధ, పాల్గొన్నారు

## పరిసరాలు శుభ్రంగా వుంచాలి

### --- వైరా మున్సిపల్ ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత



**వైరా, జూలై 14(మనం న్యూస్ ) :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని అయిదవ వార్డ్ లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని అ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మున్సిపల్ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో పలు ప్రాంతాల్లో తిరిగిన కౌన్సిలర్ సునీత ప్రసాద్ ఇంటి పరిశుభ్రతలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎలాంటి వస్తువులలో డబ్బాలలో గుంటలలో పాత టైర్ లలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని సూచించారు. మన ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉంటే వాటి ద్వారా వ్యాధులు ప్రబులుతాయని దోమలు వృద్ధి చెందుతాయని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగస్వామిలై ఇంటి పరిసరాలతో పాటు వార్డును కూడా పరిశుభ్రంగా వుంచాలని ఉంచుకుందామని సునీత తెలిపారు. అలాగే తడి చెత్త పొడి చెత్త వేర వేరు చేసి మునిసిపాలిటీ సిబ్బంది ట్రాక్టర్ కు అందించా వార్డు ప్రజలకు సూచించారు . ఈ కార్యక్రమంలోవార్డు అధికారి లాల్ మీయ ఏ ఎన్ ఎం శ్రీలత , ఆర్పి నాగమణి, ,అంగన్వాడీ టిచ్చార్ శ్రీదేవి,రేణుక,ప్రభాకర్ పలువురు మునిసిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ గవర్నర్ శివప్రసాద్‌కు ఘన స్వాగతం



**వెరా, జూలై 14(మనం న్యూస్) :** లయన్స్ క్లబ్ 320ఇ .2023.24నూతన జిల్లా గవర్నర్ గాట్ అంబాసిడర్ శివప్రసాద్ అమెరికా బోస్టన్ నగరం లో గవర్నర్ గాప్రమాణస్వీకార చేసి వైరా వచ్చిన సందర్భంగా వైరా హరిహరసుత అయ్యప్ప క్షేత్రం దగ్గర జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరు మధుసూదన్ రావు, జి ఎం టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, వైరా గ్రేట్ విజన్ క్లబ్ లయన్స్ క్లబ్ లు అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, ఉంద్రు వరలక్ష్మి ఘన స్వాగతం పలికారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఘనంగా స్వాగతం పలికిన సభ్యులను నాయకులను అభినందించారు. కార్యక్రమంలో నూకల ప్రసాదరావు, చింతోజు నాగేశ్వరరావు, .గజ్జల కృష్ణమూర్తి , తోటకూర శ్రీకాంత్, కిషన్ రాయ్, రామకృష్ణ, అబ్బూరి రమేష్, జాలా మహాలక్ష్మి, చెరుకూరి శ్రీనివాసరావు, రీజియన్ సెక్రటరీ వై.బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన ఎంపీపీ రేగా కాళిక

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



**కరకగూడెం జులై 14 (మనం న్యూస్):** సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక అన్నారు. శుక్రవారం కరకగూడెం మండల ప్రభుత్వ వైద్యశాల తనిఖీ చేసి రక్త పరీక్ష కేంద్రాలను వార్డులను పరిసరాలను పరిశీలించి వైద్యాధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. ఇందుకుగాను కాచి వడగాచిన నీళ్లు సేవించాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు.వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగాసీజనల్‌వ్యాధులైన మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రభలే అవకాశం అధికంగా ఉంటుందని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాచి వడగాచిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు.అనంతరం ఆసుపత్రి చుట్టుపక్కల పరిసరాలను,మందులను, పరిశీలించి,రోగులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వైద్యాకారి కారం మధు,సబ్ యూనిట్ లింగ నాయక్,అరుణ్ బాబు,ఎంపిఓ కుమార్,స్థానిక సర్పంచు ఉకే రామనాథం,జడ్పీటీసీ కొమరం కాంతారావు,ఎంపీటీసీ యలిపెద్ది శైలజ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**దమ్మపేట, జూలై 14(మనం న్యూస్):** దమ్మపేట గ్రామంలో శనివారం ఉదయం అశ్వరావుపేట నియోజవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదగా కళ్యాణలక్ష్మి,షాధిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉందని బిఆర్ఎస్ మండల కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 10గంటలకు దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో 53 లబ్ధిదారులకు చెక్కులు అందచేస్తారని, ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు అందరూ హాజరు కావాలని కోరింది.

## హరిసింగ్‌పై కాంగ్రెస్ ధ్వజం

### షాడో ఎమ్మెల్యే అంటూ ఆరోపణ రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలకు ఖండన



**ఇల్లందు, జూలై 14 (మనం న్యూస్):** ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హరిసింగ్‌పై కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు డాక్టర్ రామ్ చందర్ నాయక్, దళ్ సింగ్ నాయక్ మాట్లాడారు. ఇల్లందు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట టిఆర్ఎస్ నాయకులు ధర్నా చేస్తూ ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ హరి సింగ్ నాయక్ అహంకారపూరితంగా మాట్లాడుతున్నాడని, రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఆనాడు రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కి తెచ్చుకున్నాడని, ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కష్టించి పని చేసి గెలిపిస్తే బిఆర్ఎస్‌కు అమ్ముడుపోయావని విమర్శించారు. రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి కాదని గుర్తుంచుకో అని హెచ్చరించారు. సిగ్గుంటే పదవికి రాజీనామా చేసి బిఆర్ఎస్ టికెట్‌పై గెలవాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల్ని వక్రీకరించి బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని, ప్రజలు ఎవరు కూడా నమ్మే ప్రసక్తే లేదని అన్నారు. బడుగు బలహీన వర్గాల పార్టీ, రైతులకు అండగా ఉండేది కాంగ్రెస్ మాత్రమేనన్నారు. రాబోయే రోజుల్లో నీ టిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టబోతున్నామని అన్నారు. రేవంత్‌రెడ్డి మీద మరోసారి ఇష్టానుసారంగా మాట్లాడినట్టయితే బట్టలు ఊడదీసి గుండు కొట్టించి ఇల్లందు నియోజకవర్గ నుంచి తరిమి, తరిమి, కొడతారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎవరు కూడా గాజులేసుకొని లేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, పట్టణ ఉపాధ్యక్షులు ఐజాక్, పట్టణ బీసీ సెల్ నాయకులు ఆవుదుర్తి శంకర్, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, పట్టణ మైనార్టీ నాయకులు మసూద్, పట్టణ కార్యదర్శి వాసుదేవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవి భద్రం, ఈశ్వర్ గౌడ్, ఆర్ జగన్నాథం, నందకిషోర్, సైదులు, పంచాయితీ పరిషత్ జిల్లా చైర్మన్ ఎండి ఇబ్రహీం, ఐ ఎన్ టి సి నాయకులు వెంకట్ నారాయ, కే లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న శీను, పాల్గొన్నారు.

## టిడిపి ఇల్లందు పట్టణ అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

### అధ్యక్షులుగా పాలమలు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఉప్పునూతల రాజేందర్ గౌడ్





**ఇల్లందు, జూలై 14 (మనం న్యూస్):** టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులుగా పాలమలు బాలకృష్ణ, ప్పునూతల రాజేందర్‌గౌడ్ నియమితులయ్యారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , పార్లమెంట్ అధ్యక్షులు కొండపల్లి రాంచందర్ రావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కమిటీలను ప్రకటిస్తున్నాట్టు తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ ప్రకటించారు. ఇల్లందు పట్టణ అధ్యక్షులు గా ఎన్నికైన బాలకృష్ణ గతంలో ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్ గా రెండు పర్యాయలు పని చేశారని, అలాగే యస్. సి సెల్, లీగల్ సెల్‌లో పని చేశారని తెలిపారు. పార్టీ కష్టకాలంలో ఉన్నా సమయంలో కూడా అంకితభావంతో పని చేశారని వంశీ తెలిపారు. ఉప్పునూతల రాజేందర్ గౌడ్ కుటుంబం కూడా మొదటి నుండి తెలుగుదేశమేనన్నారు. రాజేందర్ గౌడ్ తండ్రి ఆగయ్య గౌడ్ గతంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులుగా పని చేశారని తెలిపారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శిలుగా నియమితులైన బాలకృష్ణ, రాజేందర్ లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పట్టణంలో అనేక అభివృద్ధి చేసిందని, అలాగే యస్. సి, యస్.టీ, బీసీ లకు రాజ్యధికారం ఇచ్చి రాజకీయంగా కూడా ప్రోత్సహించిందని ఇలాంటి పార్టీలో పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో ఈ పదవిని ఇచ్చిన జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు రాంచందర్ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ కృతజ్ఞతలు తెలిపారు.తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కి తమ వంతు కష్టపడి ముందుకు తీసుకోపోతాము అని తెలిపారు.

## పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు

### పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయండి

### టిఎస్‌టిటిఎఫ్ మండల అధ్యక్షులు ఇస్లావత్ నరేష్




**ఆళ్లపల్లి, జూలై 14 (మనం న్యూస్):** రాష్ట్రంలోని 33 జిల్లాల ఉద్యోగస్తుల ఆశయ సాధనకై జూలై 16న జోగులాంబ గద్వాల్ జిల్లాలో మొదలయ్యే పాత పెన్షన్ సాధన సంఘాల యాత్రని విజయవంతం చేయాలని టీఎస్ టిటిఎఫ్ మండల అధ్యక్షులు ఇస్లావత్ నరేష్ నరేష్ శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టల్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఉద్యోగులను పారిశ్రామికవేత్తలకు పెట్టుబడి దారులుగా మార్చి ఉద్యోగుల వృద్ధాప్య భవిష్యత్తును దళారి చేతిలో పెట్టిన ఈ దళారీ పెన్షన్ విధానం సిపిఎస్ ను రద్దు చేయాలనే ఉద్దేశంతో పాత పెన్షన్ సాధన సంకల్పన రథయాత్రను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 'పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు' అంటూ పోరాటం చేస్తూ నిజాం కాలేజీ శంఖారావం, సామూహిక సెలవు, ధర్మదీక్షలు, సత్యాగ్రహ దీక్షలు, హైదరాబాద్ నగరం లో జన జాతర వంటి పోరాటం రూపాన్ని అనుసరించి సిపిఎస్ ఉద్యోగులకు 2018 సంవత్సరంలో జీవో నెంబర్ 60 ద్వారా గ్రాట్యూటి, చనిపోయిన ఉద్యోగులకు కుటుంబాలకు ఫ్యామిలీ పెన్షన్ సాధించి పెట్టిన ఘనత మనదేనని వారన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథ అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని లక్షా 72 వేల మంది సిపిఎస్ ఉద్యోగుల కు సాధరన ఎన్నికల కంటే ముందే సిపిఎస్ ను రద్దు చేసి ఉద్యోగస్తులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూక్య రమేష్, వీరన్న, చిరంజీవి ,పాపారావు, హిర్లాల్, రాధా, అరుణకుమారి, జ్యోతి బస్, రామదాస్, తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్ బిక్ష కాదు ...ఉద్యోగి హక్కు..

## టీ.ఎస్, టి,టి,ఎఫ్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్

## పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయండి




**కరకగూడెం, జూలై 14 (మనం న్యూస్):** రాష్ట్రంలోని 33 జిల్లాల ఉద్యోగస్తుల ఆశయ సాధనకై జూలై 16న జోగులాంబ గద్వాల్ జిల్లాలో మొదలయ్యే పాత పెన్షన్ సాధన సంఘాల యాత్రని విజయవంతం చేయాలని టీఎస్ టిటిఎఫ్ మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టల్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఉద్యోగులను పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులుగా మార్చి ఉద్యోగుల వృద్ధాప్య భవిష్యత్తును దళారి చేతిలో పెట్టిన ఈ దళారీ పెన్షన్ విధానం సిపిఎస్ ను రద్దు చేయాలనే ఉద్దేశంతో పాత పెన్షన్ సాధన సంకల్పన రథయాత్రను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు అంటూ పోరాటం చేస్తూ నిజాం కాలేజీ శంఖారావం, సామూహిక సెలవు, ధర్మదీక్షలు, సత్యాగ్రహ దీక్షలు, హైదరాబాద్ నగరం లో జన జాతర వంటి పోరాటం రూపాన్ని అనుసరించి సిపిఎస్ ఉద్యోగులకు 2018 సంవత్సరంలో జీవో నెంబర్ 60 ద్వారా గ్రాట్యూటి, చనిపోయిన ఉద్యోగులకు కుటుంబాలకు ఫ్యామిలీ పెన్షన్ సాధించి పెట్టిన ఘనత మనదేనని వారన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథ అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని లక్షా 72 వేల మంది సిపిఎస్ ఉద్యోగుల కు సాధరన ఎన్నికల కంటే ముందే సిపిఎస్ ను రద్దు చేసి ఉద్యోగస్తులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి సురేష్ ఎం రవి, డి జగన్, డి మదార్ నాయక్, గంగరాజు, బి రాము ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల దీక్షకు కాంగ్రెస్ నాయకులు జి.రవి సంఘీభావం



**ఇల్లందు, జూలై 14(మనం న్యూస్) :** ఇల్లందు మండలంలోని 29 గ్రామపంచాయతీల పంచాయతీ కార్మికులు గత తొమ్మిది రోజులుగా వారి న్యాయబద్ధమైన డిమాండ్ల కోసం చేస్తున్న దీక్షకు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ .జి .రవి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిని అందరిని పర్మినెంట్ చేయాలని, వారికి 11వ పి ఆర్ సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19000 లను వేతనంగా చెల్లించాలని, ఆ లోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600, పంప్ ఆపరేటర్లు , ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్ లకు 19500 జీతం గా ఇవ్వాలని, ప్రమాదం జరిగి మరణించిన కార్మిక కుటుంబానికి పది లక్షల నష్ట పరిహారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని, గ్రామపంచాయతీ ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రమ తొలగింపులను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసిక తిరుమల్, మాజీ కౌన్సిలర్ దారావత్ కృష్ణ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి కమల, పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ అరవిందస్వామి, కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాషా, సూరజ్, రవి తదితరులు కార్మికులకు సంఘీభావం తెలిపారు.



# కార్మికుల దీక్షకు కాంగ్రెస్ నాయకురాలు బానోత్. విజయలక్ష్మి మద్దతు



**ఇల్లందు, జూలై 14(మనం న్యూస్) :** గ్రామపంచాయతీ కార్మికుల దీక్ష కు టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయలక్ష్మి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసి సెక్రటరీ బానోత్ కిషన్ నాయక్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని పారిశుధ్య కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారని, సరైన జీతాలు కూడా ఇవ్వకుండా వారితో వ్యట్టిచారికి చేయించుకోవడం ప్రభుత్వానికి సరైన విధానం కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు వారిక న్యాయబద్ధమైన డివాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఇల్లందు - టేకులపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం పొలాలలో పనులు చేస్తున్న రైతులతో చేయి చేయి కలిపి కలుపు తీశారు. పగటిపూట ప్రచారంలో ఇంటింటికి వెళ్లినప్పుడు రైతులు ఇండ్లలో లేకపోవటాని గుర్తించిన కాంగ్రెస్ నాయకురాలు విజయలక్ష్మి నేరుగా రైతులు పొలాల దగ్గర పనులు చేసుకుంటూ ఉండడాన్ని గమనించి వారి వద్దకు వెళ్లారు. తను కూడా పొలం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలనికోరారు. అనంతరం టేకులపల్లి మండలం బిల్లుడు తండా చేలలో కూలి వాళ్లతో కలిసి కలుపు తీశారు. కాంగ్రెస్ పాలన వస్తే పేద ప్రజల కష్టాలు తీరుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో దిబ్బెందుల శ్రీనివాస్, రామకృష్ణ, సాయి చరణ్, మొదలగువారు పాల్గొన్నారు.

# అర్ధ నగ్నంగా మోకాళ్లపై నడిచి పంచాయతీ కార్మికుల నిరసన




**దమ్మపేట, జూలై 14(మనం న్యూస్):** దమ్మపేట గ్రామ పంచాయితీ కార్మికుల తొమ్మిదవ రోజు సమ్మెలో భాగంగా అర్ధ నగ్నంగా మోకాళ్ళ పైన నడుచుకుంటూ పంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. మల్కవరం .లచ్చాపురం. పెద్ద గొల్లగూడెం .పార్కుల గండి. ఆర్లే పెంట .జగ్గారం .బాలరాజు గూడెం .పట్వారిగూడెం .గ్రామ పంచాయతీల్లో సమస్యలను ప్రజలకు వివరించుకుంటూ నిరసన తెలిపారు. 16వ తారీకు నుండి అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రతి ఇంటికి వెళ్లి ఈ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని వివరించి చెప్పి ప్రజల్లో చైతన్యం తీ సు కొ స్తా వ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు తంగెళ్ళమూడి శివకృష్ణ .సుంకు పాక ధర్మ .గొర్రెపాటి బసవయ్య. పెంకి ప్రభాకర్ .పెరుమళ్ళ రాంబాబు. నరసమ్మ .బాబు. ముత్యాలరావు .వెంకటేశు. నాగార్జున .మహేష్ .పండేటి చెన్నారావు .తిమ్మరాజు అన్నవరం కార్మికులు పాల్గొన్నారు.

# సారపాకలో పడకేసిన పారిశుధ్యం



**బూర్గంపాడు, జూలై 14 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామం లో చెత్త పేరుకుపోయి పారిశుధ్యం లోపించింది. ఇటీవల గ్రామ పంచాయతీ సిబ్బంది తమ కోర్కెల నిమిత్తం సమ్మె చేస్తున్న నేపథ్యంలో గ్రామంలో ఎక్కడబడితే అక్కడ చెత్త రోడ్లపై దర్శనమిస్తూ ఉంది. ప్రస్తుతం రానున్నది వర్షాకాలం కాబట్టి ఇదే చెత్త ఇలాగే రోడ్లపై కొనసాగితే పందులు, కుక్కలు వీర విహారం చేసి అస్తవ్యస్తంగా ప్రదేశాలు తయారై దుర్గంధం వేదజల్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత నాలుగు రోజులుగా త్రాగునీరు రాక గ్రామంలో నానా అవస్థలు పడుతూ ఉన్నారు. ఎక్కడ చెత్త అక్కడే రోడ్ల పైన ,ఇంటి చుట్టుపక్కల ప్రదేశాలలో తప్పని పరిస్థితుల్లో వేయవలసిన పరిస్థితి గ్రామస్తులకు ఏర్పడింది. సారపాకలో చెత్త పబ్లిక్ రోడ్డుపై పేరుకుపోవడంతో స్థానికులు బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ ప్రస్తుతానికి ఉపశమనం పొందుతూ ఉన్నారు .త్వరలో ఈ చెత్తను తీసివేసి తమ ఆరోగ్యాలు పాడవకుండా చూడాలని స్థానికులు కోరుకుంటూన్నారు .ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో అనేక వ్యాధులు సోకే అవకాశం పొంచి ఉంది. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని కార్మికుల సమస్య పరిష్కరించడమా ..లేదా స్థానికుల ఇబ్బందులను తొలగించడమో చేయాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## – న్యాయమైన పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు

## –సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 14 (మనంప్రతినిధి) :** జూలై 6న ప్రారంభమైన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉండటంవల్ల దుర్గంధంతో పల్లెల్లో నివసించే ప్రజలు అనేక సమస్యలు పడుతున్నారని వీటివల్ల అనారోగ్యంతో ప్రజలు ఆస్పత్రిలో పాలు అవుతారని వీటన్నిటికీ కారణం ప్రభుత్వ వైఫల్యమేనని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తే వారి జీవితాలతో చెలగాటం ఆడాలని చూస్తే ప్రత్యక్ష పోరాటానికి సిపిఎం సిద్ధంగా ఉందన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని జీవో నెంబర్ 60 ని అమలు చేయాలని గ్రాడ్యుటి ,ఈఎస్ఐ, పిఎఫ్, ఆదివారం సెలవులు, మరణిస్తే అంత్యక్రియల ఖర్చులు ఇటువంటి కనీస సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల పట్ల దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించనీ యెడల తీవ్ర పరిణామాలకి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఒక ప్రకటనలో తెలిపారు.

# టి ఎమ్ ఆర్ పి ఎస్ టేకులపల్లి మండల కన్వీనర్ గా మీసాల రాములు నియామకం



**ఇల్లందు, జూలై 14 (మనం న్యూస్) :** టేకులపల్లి మండలానికి చెందిన టి ఎమ్ ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు టేకులపల్లి ఎస్సీ కాలనీమీసాల రాములు ని టేకులపల్లి మండల తెలంగాణ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ గా నియమించారు. ఇల్లందు మండలంలోని ధనియాలపాడు గ్రామంలో జరిగిన ఈ సమావేశంలో, తెలంగాణ ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు టేకులపల్లి నివాసులైన కనకం రమణయ్య, సిరికొండ స్వామి, కుక్కమూడి రమణయ్య, తెలంగాణ ఎంఆర్పిఎస్ ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు రాచపల్లి శ్రీనివాస్, రాచపల్లి చంద్రశేఖర్, టిఎంఆర్పిఎస్ ఇల్లందు మండల అధ్యక్షులు వంగూరు కోటయ్య, టిఎమ్ఆర్పిఎస్ ఇల్లందు పట్టణ అధ్యక్షులు టేకుమట్ల దుర్గాప్రసాద్ మాదిగ పాల్గొన్నారు.

# ఘర్షణ ఘటన దురదృష్టకరం

## భవిష్యత్తులో జరగనివ్వం

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం

**ఖమ్మం, జూలై 14(మనం న్యూస్) :** వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకుల గ సిబ్బంది వ్యవహరించిన తీరు సరైంది కాదని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనతో తెలిపింది. 12వ తేదీన జరిగిన ఘటనలో తమ సిబ్బంది తొందర పడ్డారని ఆ ప్రకటనలో తెలిపింది. ఏఐఎస్ఎఫ్, ఎన్ఎఫ్ఎఐ, పిడిఎస్ యు విద్యార్థి సంఘాలు విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం బండిస్ పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఘర్షణ చోటు చేసుకుందని తమ సిబ్బంది తొందర పడ్డారని ఇక ముందు ఇటువంటి ఘర్షణలకు తావివ్వబోమని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తెలిపింది.

# 29 న ఖమ్మం లో అమిత్ షా బహిరంగ సభ

## ---రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అమెరికా నుండి వచ్చాక పూర్తి సమాచారం వెల్లడి

## ---విలేకరుల సమావేశంలో పొంగులేటి సుధాకర్ రెడ్డి



**ఖమ్మం, జూలై 14(ఖమ్మం బ్యూరో)** : బి.జె.పి పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 29 న ఖమ్మం లో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా బహిరంగ సభ ఉంటుందని,పూర్తి స్థాయి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని బి.జె.పి తమిళనాడు సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షత న జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ లో రాజకీయ క్రీడలు మొదలు అయ్యాయని అన్నారు.పిట్టల దొర మాటల తో బంగారు తెలంగాణ సినిమా చూపిస్తున్నాడని విమర్శించారు.బంగారు తెలంగాణ పేరుతో ఓట్ల కోసం నాటకాలు ఆడుతున్నాడని,బిజెపి ని ఎట్లా బద్నాం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.స్కాం లు లేని స్కీమ్ లు ఉన్న పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు.కర్ణాటక వేరు తెలంగాణ వేరు అని,ప్రజల దృష్టిని సమస్యల నుండి మరలస్తున్నారన్నారు.నకిలీ విత్తనాలు అరికట్టే వారు లేరని,నకిలీ విత్తనాలు మీద నిఘా లేదని పేర్కొన్నారు.రైతు బందు అందరికీ పడలేదని,బి.ఆర్.ఎస్ వాళ్ళు చెప్పిన వాళ్ళకే దళిత బంధు అని అన్నారు.కేంద్రం ఇచ్చే సబ్సిడీలు ప్రజలకు తెలవనియ్యరనిముంత్రి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నాడని ఆరోపించారు.కేంద్రం ఇచ్చిన నిధులు గురించి చెప్పాలనిఆయుస్మాన్ భవన్ ను రానియ్యారరన్నారు.గంజాయి మత్తు మందు ఈ జిల్లాలో ఎక్కువగా వినియోగంలో ఉందని,అక్రమ దందాలు అక్రమ గంజాయి ని పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు.గంజాయి వల్ల క్రైమ్ ఎక్కువగా ఉంటుందన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజా ఉద్యమంగా గంజాయి ని అరికట్టాలన్నారు.సామూహిక వనభోజనాలు ఏర్పాటు చేసి అందరికీ దగ్గర కావడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో ఈ నెల 16న ఏర్పాటు చేస్తున్నామని తెలిపారుబి.ఆర్.ఎస్ కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్ ను ప్రజల్లోకి తీసుకపోతామన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మన్ కీ బాత్ కార్యక్రమ రాష్ట్ర కన్వీనర్ శ్రీ గెంటెల విద్యాసాగర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడో డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొంగల సత్యనారాయణ , జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్ రాథోడ్ , నున్న రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, జిల్లా ఉపాధ్యక్షులు గుత్త వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి నూకల రామ్మోహన్ రెడ్డి , ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య , యువ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్ గారు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్ , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు దొడ్డ అరుణ అనిత, ఖమ్మం వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి దీ కొండ శ్యామ్, శంకర్ గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ రైట్

## ---టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, జూలై 14(ఖమ్మం బ్యూరో)** : భరత దేశంలోనే, మొదటి సారిగా ఉచిత విద్యుత్ 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇచ్చిన ఘనత, కాంగ్రెస్ పార్టీదని, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి,పేర్కొన్నారు. శుక్రవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఉచిత విద్యుత్ మీద మాట్లాడే అర్హత బి ఆర్ ఎస్ పార్టీ కి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి రైతు పక్షపాతి అని, ఆనాడు డా క్టర్ వై ఎస్ రాజ శేఖర్ రెడ్డి ఏక కాలంలో రైతులకు ఋణ మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అన్నారు.రైతులకు చాలా రకాల సబ్సిడీలు ఇచ్చి, కాంగ్రెస్ రైతును రాజును చేసిందన్నారు.ఆనాడు చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జిల పెంపుదలను, విద్యుత్ కోతలను నిరసిస్తూ, ఆనాడు వై ఎస్ నిరాహార దీక్షకు దిగితే, చంద్రబాబు దగ్గర రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కి సలహాదారుగా ఏమి మాట్లాడకుండా ఉండి, ఈ రోజు మా నాయకులు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించటం తెలంగాణ సమాజం గమనిస్తుందన్నారు.ఆనాడు బషీర్ బాగ్ లో రైతులపై కాల్పులు జరుపుతుంటే, మీరు డిప్యూటీ స్పీకర్ గా ఉన్న కెసిఆర్ ఏమి చేశారని విమర్శించారు. విద్యుత్ సబ్ స్టేషన్స్ లో లైన్ క్లియర్ రిజిస్టర్స్ ను పరిశీలిస్తే, మీరు 10, 11 గంటలు కూడా విద్యుత్ ఇవ్వడం లేదని చాలా చోట్ల రికార్డ్ లే తెలియజేస్తున్నాయన్నారు.సెప్టెంబర్, 17 న కాంగ్రెస్ పార్టీ ప్రకటించబోవు మేనిఫెస్టో లో రైతులకు ఉచిత విద్యుత్ అంశం ఉంటుందని, రేవంత్ రెడ్డి తెలియజేసారన్నారు. ఇది బి ఆర్ ఎస్ చేస్తున్న అనవసర రాద్ధాంతం అని, ఈ ద్యాస పాలన మీద, ప్రజా సంక్షేమం మీద పెడితే బాగుంటుందన్నారు.ఈ ప్రెస్ మీట్ లో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధులు సంకెపల్లి సుధీర్ రెడ్డి, మేడం బాల కృష్ణ, వెంకట రమణ, మీడియా కో ఆర్డినేటర్ వచన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయిలో విభిన్న రంగాల్లో నూతన ఆవిష్కరణలు జరగాలి : కలెక్టర్



**ఖమ్మం, జూలై 14(ఖమ్మం బ్యూరో)** : గ్రామ స్థాయిలో విభిన్న రంగాల్లో నూతన ఆవిష్కరణలు జరిగివుంటే వాటిని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఇంటింటా ఇన్నోవేటర్ కు సంబంధించి పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దైనందిన జీవితంలో మనం ఎదుర్కొనే సమస్యలను చిట్కాలతో సులువుగా చేయగలిగే ప్రతీది ఆవిష్కరణ నే అని తెలిపారు. ఇలాంటి నూతన ఆవిష్కరణలు వ్యవసాయ రంగంలో గ్రామ స్థాయిలో అనేకం వుంటాయని, అట్టి వాటిని వెలికితీసి వినూత్న ఆవిష్కరణ లకు ప్రోత్సాహం ఇవ్వడమే ఇంటింటా ఇన్నోవేటర్ లక్ష్యమని ఆయన అన్నారు. వివిధ రంగాల్లో చేపట్టిన నూతన ఆవిష్కరణలు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పంపించేందుకు వాట్సాప్ నెంబర్ +91 9100678543 కు పంపించాలని ఆయన తెలిపారు. ఆగస్టు 15న పరేడ్ గ్రౌండ్ లో జరిగే వేడుకల్లో ఒక స్టాల్ ఏర్పాటు చేసి, ఇట్టి ఆవిష్కరణలు ప్రదర్శించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ సిఐగా పోసెట్టి బాధ్యతలు స్వీకరణ



**నేలకొండపల్లి, జూలై 14(మనం న్యూస్) :** నేలకొండపల్లి ఎక్సైజ్ సిఐగా టాస్క్‌ఫోర్స్‌లో ఇన్స్‌పెక్టర్‌గా పనీ చేస్తున్న పోశెట్టి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన విజయేందర్ బదిలీ అయ్యారు. దీంతో పోసెట్టి నేలకొండపల్లికి వచ్చారు. శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన కొండూరు సుధాకర్



**సత్తుపల్లి, జూలై 14(మనం న్యూస్) :** మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్ల జాను సతీమణి తాళ్ల పద్మకుమారి, మండల పరిధిలోని సిద్దారం గ్రామానికి చెందిన గోళ్లమూడి కూనయ్య భౌతిక కాయాలకు పొంగులేటి సుధాకర్‌రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ శుక్రవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉడతనేని అప్పారావు, వినయ్‌బాబు, రమణ, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి భవన్ సందర్శన

## ప్రజా ప్రతినిధులకు తేనేటి విందు
## సమస్యలపై నామ కు వినతి
## - సన్మానం
## నామ నేతృత్వంలో పార్లమెంట్, లైబరీ సందర్శన



**ఖమ్మం, జూలై 14(మనం బ్యూరో):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నిర్దేశకత్వం...నేతృత్వంలో వారి ఆహ్వానం మేరకు విజ్ఞాన యాత్రలో భాగంగా ఖమ్మం నుంచి ఏపీ ఎక్స్ ప్రెస్ లో న్యూఢిల్లి వెళ్లిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా ప్రతినిధుల బృందం శుక్రవారం న్యూఢిల్లీ చేరుకుంది. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు న్యూఢిల్లీలో ఎంపీ నామ నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ఎంపీ నామ ఇచ్చిన ఆతిధ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో వారంతా ఎంపీ నాగేశ్వరరావుతో భేటీ అయిన తర్వాత నామ తో కలసి తేనేటి విందులో పాల్గొన్నారు.

**సమస్యలపై నామకు వినతి**

ఈ సందర్భంగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు , దమ్మపేట జెట్పీటీసీ పైడి వెంకటేశ్వ రరావు, అశ్వారావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండి పుల్లారావు, ములకలపల్లి మండల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు తదితరులు నామను కలసి తమ ప్రాంత సమస్యలపై వినతి పత్రం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మా నించారు. సమస్యలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసికెళ్ళి పరిష్కరిస్తానని నామ ప్రజా ప్రతినిధులకు స్పష్టం చేశారు.

**చారిత్రక ప్రదేశాల సందర్శన**

తొలి రోజైన శుక్రవారం ప్రజా ప్రతినిధులంతా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో న్యూఢిల్లోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించి, పలు ఆసక్తికర మైన విషయాలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి భవన్, రాష్ట్రపతి భవన్ లోని మ్యూజియం, పార్లమెంట్, లైబ్రరీ, లోటస్ టెంపుల్, కాళికామాత గుడి, తదితర చారిత్రక ప్రదేశాలను చూశారు.ఎంపీ నామ నాగేశ్వరరావు నేతృత్వంలో పార్లమెంట్ లైబ్రరీ ని సందర్శించి, ఎన్నో ఆసక్తి కరమైన అంశాలను తెలుసుకున్నారు. ఎంపీ నామ వారికి దగ్గరుండి , పార్లమెంట్ వ్యవహారాలకు సంబంధించి, ప్రజా ప్రతినిధులకు వివరించారు. ఈ విజ్ఞాన యాత్రలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు (పాల్వంచ), సొసైటీ అధ్యక్షులు మండే వీర హన్మంతరావు, అన్నపురెడ్డిపల్లి అశ్వారావుపేట, దమ్మపేట, పాల్వంచ , చంద్రుగొండ, లక్ష్మీదేవిపల్లి, ములకలపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, బండి పుల్లారావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, పూసల విశ్వనాధం,మల్లెల శ్రీరామ్మూర్తి, మంతపురి రాజుగౌడ్, దారా వెంకటేశ్వరరావు, కొట్టి వెంకటేశ్వరరావు, మోరంపూడి అప్పారావు, జెట్పీటీసీలు పైడి వెంకటేశ్వరరావు( దమ్మపేట ) , బరపాటి వాసుదేవరావు ( పాల్వంచ ) , భరత లాలమ్మ, భరత రాంబాబు , భరత లాస్యశ్రీ ( అన్నపురెడ్డిపల్లి ) , జెట్పీ కో ఆప్షన్ సయ్యద్ రసూల్, ఎంపీపీ లు జల్లేపల్లి శ్రీరామ్మూర్తి( అశ్వారావుపేట ) , మేడి సరస్వతి ( పాల్వంచ), మట్ల నాగమణి( ములకలపల్లి, భూక్యా సోన ( లక్ష్మీదేవిపల్లి ) , భూక్యా బాలాజీ , పాయం లలిత , సున్నం ప్రసాద్ ( అన్నపురెడ్డిపల్లి) , సోయం ప్రసాద్ ( దమ్మపేట) , కొత్తగూడెం కు చెందిన పాటిబండ్ల వీరవర ప్రసాద్ విజ్ఞాన యాత్రలో ఉన్నారు.

# ఐటిసితో యువతకు ఉద్యోగ అవకాశాలు

## జడ్పిటిసి శ్రీలత

## దత్తత గ్రామంలో ఇంకా అభివృద్ధి చేయాలి



**బూర్గంపాడు ,జూలై 14( మనం న్యూస్ ) :** ఐటిసి 8వ ప్లాంట్ ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన బూర్గంపహాడ్ మండల జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత సారపాక ఐటీసీ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నెంబర్ 8వ ప్లాంటు స్థాపనకై ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ప్రసంగించారు. ఐటిసి మన సారపాక లో ఉండటం వలన పత్యేక్షంగా, పరోక్షంగా ఎంతో మందికి జీవనోపాధి లభిస్తుంది అన్నారు. నూతనంగా 8 వప్లాంట్ ఏర్పాటు చేయడం వలన ఇంకొంతమందికి ఉపాధి లభిస్తుంది అన్నారు, పరిసర ప్రాంత ఆబివృద్ధి కి ఎంతో సహాయం చేస్తుంది అన్నారు, కరోనా, గోదావరి వరదలు లాంటి కష్టం కాలలో ఆదుకున్నది ఐటిసి అని గుర్తు చేసారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమలు చేస్తున్న ఐటిసి మన ప్రాంతం లో ఉండటం మన అదృష్టంగా భావించాలన్నారు. ఐటిసి పరిశ్రమ మరింత అభివృద్ధి చెంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, దత్తత గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలని యాజమాన్యానికి సూచించారు.

# ఐటిసి పరిశ్రమ ఏజెన్సీకి వరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళిక పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు మాట్లాడుతూ ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ఎవరి అభిప్రాయం వారు చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. బాధ్యతగా మన ప్రాంతంలో ఉన్న కంపెనీని విస్తరించడంలో భాగంగా అనేకమైనటువంటి లాభాలు తాను చెప్పేది ఒక రైతుగా వ్యక్తిగతంగా చెప్పడం జరిగింది అన్నారు. కంపెనీ ఏర్పాటు చేసుకోవడం వల్ల స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు. కుటుంబాలు ఉపాధి పొందుతాయని ఆయన గుర్తు చేశారు. పర్యావరణం కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో పర్యావరణ పరిరక్షణ కోసం హరితహారం కార్యక్రమాల్లో భాగంగా భారీ ఎత్తున మొక్కలు నాటడం జరిగిందని ఆయన అన్నారు.గత సంవత్సరం ఐటీసీ ద్వారా వరదలు వచ్చినప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా యాజమాన్యం సహాయ, సహకారాలు అందించిందని ఆయన గుర్తు చేశారు.యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఇక్కడ కంపెనీ ఏర్పాటు చేసుకోవడం వల్ల గొప్ప,గొప్ప అవకాశాలు పొందవచ్చు అని అన్నారు.వర్కింగ్ ప్రెసిడెంట్ పురపాలక శాఖ మంత్రివర్యులు కేటీఆర్ నాయకత్వంలో పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చెందుతున్నదని ఆయన తెలిపారు.కంపెనీ వందకు వందశాతం విస్తరణ జరగాలన్నారు.ఈ ప్రాంతంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.

# ఓటరు జాబితా పరిశీలన,

**(మొదటి పేజీ తరువాయి)** జిల్లాలో గత సంవత్సరం జనవరి 5 నుండి ఈ సంవత్సరం జనవరి 5 మద్యలో 29 వేల ఓట్లు తొలగించారని , వాటిలో 18 వేలు విచారణ ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు . మిగిలిన 11 వేలు విచారణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు . ఈ విచారణ ప్రక్రియ క్రాస్ చెకప్ చేసేందుకు ఇతర జిల్లాల తహసిల్దార్లు ద్వారా జరుగుతున్నదని , తనిఖీ పూర్తి చేయు విధంగా చర్యలు చేపట్టాలని తహసిల్దారులను ఆదేశించారు . జిల్లా ఎన్నికల అధికారి , నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో ఈవియంల ద్వారా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు . మెబైల్ వాహనాలు ఏర్పాటు ద్వారా కూడా ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించాలని చెప్పారు . నమూనా పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని , వివిప్యాట్ స్లిప్పులను బద్రపరచాలని చెప్పారు . ఇంటింటి సర్వే ప్రక్రియలో భాగంగా జిల్లాలోని 369685 గృహాల విచారణ ప్రక్రయ పూర్తి అయ్యిందని , అట్టి విచారణలో 6571 మంది నూతన ఓటర్లుగా నమోదు కావడానికి అర్హులున్నట్లు గుర్తించినట్లు చెప్పారు . గుర్తించిన వ్యక్తులకు ఓటుహక్కు కల్పించేందుకు ఫారం 6 ద్వారా నమోదు ప్రక్రియ చేపట్టినట్లు ఆయన వివరించారు . ఓటరు జాబితాలో రెండు ఫోటోలు ఒకేలా ఉన్నవి 18438 ఉన్నట్లు గుర్తించి తొలగించడం జరిగిందని , విచారణలో అర్హత ఉన్నట్లు గుర్తించిన 378 మందికి ఓటుహక్కు కల్పించేందుకు ఫారం 6 ద్వానా నమోదు ప్రక్రియ చేపట్టినట్లు ఆయన వివరించారు . బూతుస్థాయి అధికారుల నుండి పోలింగ్ కేంద్రాల వారిగా రెండు ఓట్లు కలిగిన ఓటర్లు లేరని ధృవీకరణ తీసుకోవాలని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ఇల్లందు , భద్రాచలం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు శివాజి , రత్నకళ్యాణి , మణుగూరు , ఇల్లందు , అశ్వారావుపేట , భద్రాచలం , నియోజకవర్గ కేంద్రాల తహసిల్దార్లు నాగరాజు , క్రిష్ణవేణి , విల్సన్ , రామక్రిష్ణ , ఎన్నికల విభాగపు పర్యవేక్షకులు సురేష్కుమార్ , నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ ప్రచార కమిటీ

**(మొదటి పేజీ తరువాయి)** శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ నెల 2న ఖమ్మంలో భారీ బహిరంగ సభ పెట్టి రాహుల్‌గాంధీ సమక్షంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సభను సక్సెస్ చేయడంలో పొంగులేటి విజయవంతమయ్యారు. జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలను, నాయకులను తరలించడంలో పొంగులేటి సక్సెస్ అయ్యారు. దీంతో అధిష్టానం దృష్టిలో పొంగులేటి పెట్టారు. అంతేగాకుండా కేసీఆర్‌పై పొంగులేటి ఒంటికాలుతో లేస్తూ విమర్శలు గుప్పిస్తున్న తీరు కూడా ఏఐసిసిని ఆకర్షింపచేసింది. టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫలాల్యను ఎండగడుతూ ఎప్పుటికప్పుడూ పొంగులేటి కళం విప్పుతూ వస్తూ ఉన్నారు. ఇవన్నీ ఆయనకు పదవి రావడానికి దోహదం చేశాయనడంలో అతిశయోక్తి లేదు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు...

(మొదటి పేజీ తరువాయి)

తరపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందే విధంగా చూడాలన్నారు. పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు, తద్వారా సమస్యలు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కమిటీలోని అనధికార సభ్యులు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని, క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు. ప్రతీ నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించేలా చూడాలని, ఇట్టి కార్యక్రమానికి తహసీల్దార్, ఎస్హెచ్ఓలు హాజరవ్వాలని ఆయన అన్నారు. 2017 నుండి ఇప్పటి వరకు 594 మంది బాధితులకు రూ. 8,80,11,250ల పరిహారం మంజూరు చేసినట్లు, ఇందులో 174 మంది ఎస్టీ, 420 మంది ఎస్సి బాధితులు ఉన్నట్లు ఆయన అన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఖమ్మం టౌన్ సబ్ డివిజన్ పరిధిలో 9, ఖమ్మం రూరల్ పరిధిలో 7, వైరా పరిధిలో 5, కల్లూరు సబ్ డివిజన్ పరిధిలో 9, మొత్తంగా 30 కేసులు వివిధ దశలలో విచారణలో ఉన్నాయన్నారు. అంతకు ముందు అ ర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సమావేశంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్ జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, డీటీడబ్ల్యుఓ కృష్ణా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ మాలతీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు, కల్లూరు ఆర్డీవో సూర్యనారాయణ, ఏసీపీలు ప్రసన్నకుమార్, గణేష్, బస్వా రెడ్డి, రెహ్మాన్, రామానుజం, అధికారులు, విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జి.వీరభద్రం, జే.దాస్ మహారాజ్, టి.అంజయ్య, కె. రాంబాబు, ఏ.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై నిరసన

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామం నుండి తల్లాడ ఎం.డి.ఓ కార్యాలయం రోడ్డు వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డిసిఎంఎస్ చైర్మన్ రాయల. వెంకటశేషగిరిరావు, ఎంపీపీ దొడ్డ. శ్రీనివాసరావు, రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర. వెంకటలాల్,వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి.భద్రరాజు, సర్పంచ్లు తూము. శ్రీనివాసరావు, కోసూరి. వెంకట నరసింహారావు, జొన్నలగడ్డ. కిరణ్ బాబు, శీలం. కోటరెడ్డి, పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్, సొసైటీ డైరెక్టర్లు కంపాటి. జమలయ్య, దగ్గుల. రాజశేఖర్ రెడ్డి, రేగళ్ల. సత్యం, ఉపసర్పంచ్లు గుండ్ల. వెంకటి, వజ్రల. రామిరెడ్డి,బి. ఆర్. యస్ మండల నాయకులు గుండ్ల. నాగయ్య,దగ్గుల. శ్రీనివాసరెడ్డి, బద్ధం. కోటిరెడ్డి, దిరిసాల. దాసురావు, నాయుడు.



శ్రీనివాస రావు, ముప్వ మురళి, కేతినేని చలపతిరావు, బొడ్డు వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్ శెట్టిపల్లి. లక్ష్మణ్ రావు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కోడూరి. వీరకృష్ణ,సోషల్ మీడియా మండల అధ్యక్షులు దూపాటి. నరేష్ రాజు,మండల యూత్ అధ్యక్షులు శీలం. శ్రీనివాస రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంపాటి. శశి కువార్,యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బంచరాయి భూములకు పట్టాలు ఇవ్వాలి

## తహశీల్దార్‌కు గిరిజన సంఘం వినతి

**బోనకల్, జూలై 14 (మనం న్యూస్):** ఎన్నో ఏళ్లుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న బంచరాయి భూములకు ఇంతవరకు ప్రభుత్వం పట్టాలు అందజేయలేదని ఫలితంగా వాటిని సాగు చేసుకుంటున్న నిరుపేద గిరిజన రైతులకు రైతు బంధు, రైతు బీమా వంటి ప్రభుత పథకాలు అందుకోలేకపోతున్నారని, వెంటనే సమస్యను పరిష్కరించాలని గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు౼ఎంతు శుక్రవారం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు బానోతు నాగేశ్వరరావు , లావూరి వెంకటేశ్వర్లు, గుగులోతు నరేష్ పాల్గొన్నారు.

# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**ఎర్రుపాలెం, జూలై 14 ( మనం న్యూస్):** మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని భీమవరం గ్రామంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ వెంకటలాల్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జడ్పిటిసి శీలం కవిత,సర్పంచ్ శీలం జయలక్ష్మి సంయుక్తంగా ప్రారంభించారు. దీనిలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్,బి.పి,కాళ్ళ నొప్పులు,కీళ్ళ నొప్పులు, ఆస్తమా, చర్మరోగాలు ,పైల్స్, వంటి వ్యాధులతో బాధపడుతున్న 62 మందిని పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణి చేశారు. దీనితో పాటు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ అశోక్, ఏ. ఎన్. ఎం ఇందిర ఫార్మసీస్ట్ శ్రీను,అసిస్టెంట్ సాయిబాబు,ఆశాకార్యకర్తలు వెంకట రావమ్మ,రాధ,వెంకటరమణ,బాయమ్మ ,కృష్ణమ్మ పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

## జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు

**మధిర,జూలై14(మనం న్యూస్):** మధిర మండలం నాగవరప్పడు, సిద్ధినెని గూడెం గ్రామాలలో పలు అభివృద్ధి నిర్మాణాలకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి గ్రామపంచాయితీ 10లక్షలు ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేశారు. దానిలో భాగంగా నాగవరప్పడు గ్రామం లో 10 లక్షలు, సిద్ధినేని గూడెం గ్రామంలో 10లక్షలు అంచనా గల సీసీ రోడ్లకు మండల, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కమల్‌రాజు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. నేడు తెలంగాణ గ్రామాలు అనేక మౌలిక వసతులతో పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# బచ్చోడు చెరువు అలుగుపై నిర్మాణం చేపట్టాలి

## ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి

**తిరుమలాయపాలెం, జూలై 14 (మనం న్యూస్) :** బచ్చోడు పెద్ద చెరువు అలుగుపై బ్రిడ్జి నిర్మాణం చేపడతామని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. బచ్చోడు గ్రామంలో ఉన్న పెద్ద చెరువు అలుగు, రెడ్డి కుంట చెరువు అలుగు, గైగోళ్లపల్లికి వెళ్లే కొత్తచెరువు అలుగు మత్తడులపై బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని, బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని, బచ్చోడు నుండి గైగొల్లపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలువురు గ్రామస్తులు పాలేరు ఎమ్మెల్యే కందాలు ఉపేందర్ రెడ్డికి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. స్పందించిన ఎంఎల్ఏ అతి త్వరలో బచ్చోడు పెద్ద చెరువు అలుగు సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. గైగోళ్లపల్లి బచ్చోడు రోడ్డును కూడా అతి త్వరలో తారు రోడ్డు వేసి రెండు గ్రామాల ప్రజల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. బచ్చోడు మండల ప్రతిపాదన తీసుకొచ్చినప్పుడు ఎమ్మెల్యే స్పందిస్తూ మీరు అన్ని గ్రామ పంచాయతీల తీర్మానాలు తీసుకొని కలవండని అప్పుడు మండలానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తానని అన్నారు. పై సమస్యల



కోసం బత్తూరు గ్రామ ప్రజలు అందరూ స్పందించి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని గ్రామాల్లో ఉన్న వివిధ రాజకీయ పార్టీలు అందరూ ఐక్యంగా ఉండాలని మండలం సాధించుకునే అంతవరకు ఉద్యమించాలని తిమ్మిడి హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ బోడ మంగీలాల్, సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, కాంట్రాక్టర్ రావుల వెంకటరెడ్డి, బిజెపి లీడర్లు గొర్రెపాటి లింగయ్య, నందిపాటి సతీష్, గ్రామ పెద్దలు గొర్రెపాటి లచ్చయ్య, గొర్రెపాటి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన దళితులందరికీ దళిత బంధు మంజూరు చేయాలి: బిజెపి

**మధిర,జూలై14(మనం న్యూస్):** బిజెపి ఎస్సీ మోర్చా మధిర నియోజకవర్గం ఆధ్వర్యంలో దళితులందరికీ దళితబంధు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో బిజెపి ఎస్సీ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్ నియోజకవర్గ ఇన్చార్జి



దేవరకొండ కోటేశ్వరరావు , జిల్లా అధికార ప్రతినిధి కనపర్తి ప్రకాశ్, మధిర ఎస్సీ మోర్చా టౌన్ అధ్యక్షులు దోర్నాల రవీంద్ర ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. అనంతరం జిల్లా ఎస్సీ మోర్చా నియోజకవర్గం ఇంచర్చ్ దేవరకొండ కోటేశ్వరరావు, అధికార ప్రతినిధి కనపర్తి ప్రకాష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణలో దళితులను మోసం చేస్తున్న కెసిఆర్ దళితులకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని, మూడు ఎకరాల భూమి, దళితులఅందరికి దళిత బంధు ఇవ్వాలని, నిరుద్యోగ భృతి డబల్ బెడ్ రూమ్ చర్మకారుల పెన్షన్ డప్పు కళాకారులకు పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ లతో కూడిన వినితి పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమ లో మధిర ఇంచార్జ్ ఏలూరు నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రమిసెట్టి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పాపట్లా రమేశ్,కర్యవర్గ సభ్యులు కొంచెం కృష్ణారావు, జిల్లా బీజేవైఎం కార్యదర్శి కాసిన నాగభూషణం, బీజేపీ పట్టణ ప్రదనా కార్యదర్శి బియ్యవరపు రామక్రిష్ణ,కిసాన్ మర్చా పట్టన అద్యక్షులు దోర్నాల రాంబాబు , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చలో మహబూబాబాద్ ను జయప్రదం చేయండి

### – లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్

**ఏన్కూరు, జూలై 14(మనం న్యూస్):** జూలై 30న చలో మహబూబాబాద్ ను జయప్రదం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏన్కూరు మండల కేంద్రంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్, ఏన్కూరు మండల అధ్యక్షుడు నాగేష్ నాయక్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లంబాడీల హక్కుల సాధనకై జూలై 30న చలో మహబూబాబాద్ మహా సభను గిరిజన ప్రజలు, మేధావులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజలను విచ్ఛిన్నం చేయడానికి పన్నాగం పన్నిందని, అందులో భాగంగానే 11 బీసీ కులాలను 35 లక్షల జనాభాను షెడ్యూల్ తెగల్లో కలపడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి తన కుటిల ప్రయత్నానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కులాలు ఆర్థిక, సామాజిక, రాజకీయ, వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెంది ఉన్నాయని, ఈ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చినట్లయితే గిరిజన ప్రజల మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. అందుకే నంగారవేరి లంబాడి హక్కుల పోరాట సమితి, ఎల్ హెచ్ పి ఎస్ టి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దీనిని వ్యతిరేకించాలని



తీర్మానించడం జరిగిందన్నారు. తమ డిమాండ్ల సాధనకు మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతులు నాయక్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణ నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేశవ్ నాయక్, వైరా ఇంచార్జ్ లకావత్ నాగేశ్వరావు, కల్లూరు మండల అధ్యక్షులు నందా నాయక్, సీనియర్ నాయకులు ఈశ్వర్ నాయక్, రాందాస్ నాయక్, నరేష్ నాయక్, సర్పంచ్ ప్రసాద్ నాయక్, గోపి నాయక్, రవి నాయక్ పాల్గొన్నారు.

# భాస్కర్ కి అండగా నిలిచిన ఉపాధ్యాయ సంఘం

**కారేపల్లి రూరల్, జూలై14 (మనం న్యూస్) :** మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో జరిగిన సిలిండర్ పేలుడు ఘటనలో కాలు కోల్పోయిన బాధితులకు అండగా ఉపాధ్యాయ సంఘం నిలబడింది. టీఎస్ టిటిఎఫ్



ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని రేలకాయలపల్లి గ్రామపంచాయతీ తవిసిబొడు గ్రామానికి చెందిన తేజావత్ భాస్కర్ కు 30 వేల రూపాయల నగదు ఒక క్వింటా బియ్యాన్ని వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం అధ్యక్షుడు వీరు మాట్లాడుతూ అనుకోని ప్రమాదంలో కాల్ కోల్పోయిన భాస్కర్ కు అండగా నిలిచేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భాస్కర్ ఇద్దరు పిల్లలు తవిసిబోడు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నారని దీంతో తమవంతుగా ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా రమణ, భూక్య మంగ్యా నాయక్, ఉపాధ్యాయులు దేవసింగ్, ఉపసర్పంచ్ రమేష్, గ్రామస్తులు రామ్మూర్తి, వీరస్వామి, కోటేశ్వరరావు, లాలు, నరేందర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మణరావు మృతి పట్ల జడ్పిటిసి శాంత విచారం

**చర్ల ,జూలై 14 (మనం న్యూస్) :** చర్ల మండల జడ్పిటిసి సభ్యురాలు ఇర్పా శాంత బావ అయినటువంటి కొయ్యూరు గ్రామానికి చెందిన లక్ష్మణ్ రావు ఆకస్మిక మరణంతో వారి స్వగ్రామమైన కొయ్యూరు లో విషాదఛాయలు అలుము కున్నాయి. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని టిపిసిసి సభ్యులు



నల్లపు దుర్గాప్రసాద్, జెడ్పీటిసి ఇర్పా శాంత పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు. లక్ష్మణ్‌రావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ గీతా కోదండరామయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ, ఎంపీటీసీ స్వాతి, సాల్మన్, విజయ నాయుడు, గూడపాటి సతీష్, మాతాభద్రం , సుందరి సురేష్, బాబ్జి ,గోపి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 9వరోజుకు చేరిన గ్రామ ౼పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె



**ఇల్లందు, జూలై 14 (మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరింది. శుక్రవారం ఇల్లందు మండల పరిధిలోని స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీలు,ఎంపీపీ, జడ్పిటిసిలకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు, ఎస్కే యాకుబ్ షావలి, భానోత్ రామ్ సింగ్, మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా సహకరించాలని కోరారు. గత తొమ్మిది రోజుల నుంచి కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను పెంచి,పర్మినెంట్ చేయాలని,ఎనిమిది గంటల పని అమలు చేయాలని,మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,ప్రమాద బీమా10లక్షల రూపాయలు ఇవ్వాలని,11వ పిఆర్సి ని అమలు చేయాలని కారోబార్, బిల్కలెక్టర్లను సహాయ కార్య దర్శులుగా నియమించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ జి. రవి ఆధ్వర్యంలో నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ ఉద్యోగ,కార్మిక సంఘాల జేఏసీ మండల చైర్మన్ తొగర సామేల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు పాయం వెంకన్న,జి.భాస్కర్, మల్లెల వెంకటేశ్వర్లు, జేఏసీ నాయకులు రామల్ల మోహన్ రావు,గుగులోత్ లక్ష్మణ్,ఎలక రాధాకృష్ణ,ఎగ్గి విజయ్ కుమార్,కుంజ శ్రీను, కమల,అరుణ, ఝాన్సీ,సుమలత, వంశీ,భూక్య తిరుపతి,బానోతు కిషోర్,సపావట్ వెంకన్న,ఆర్కే, భాగ్యమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### డా. సూరపనేని.శ్రీక్రాంతి



**భద్రాచలం, జూలై 14( మనం న్యూస్) :** సంతాన లేమి సమస్యతో బాధపడుతున్న మహిళల కోసం 20 వేలకు పైగా దంపతులకు విజయవంతమైన చికిత్స అందించిన హైదరాబాదులోని ప్రఖ్యాత గాంచిన హెగ్డే ఫెర్టిలిటీ హాస్పిటల్, శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భద్రాచలంలోని మా సురక్ష హాస్పిటల్ నందు ఈ నెల 16వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ గైనకాలజిస్ట్ డాక్టర్ సూరపనేని. శ్రీక్రాంతి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీక్రాంతి మాట్లాడుతూ నేటి సమాజంలోచాలా మంది మహిళలు పిసిఓడి , హార్మోన్ల సంఖ్య తక్కువ ఉండటం తదితర సమస్యతో బాధపడుతూ వివాహ అనంతరం సంతానం కలగక సంతానలేని సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. తమ హాస్పిటల్ కు చికిత్స కోసం వస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్న దానిని దృష్టిలో ఉంచుకొని, ఉచిత సంతాన సాఫల్య శిబిరాన్ని ఈ ప్రాంత ప్రజల కోసం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా ఓపి సేవలు అందించటంతో పాటు సంతానలేమి సమస్యలను అధిగమించ డానికి సలహాలు సూచనల, శిబిరంలో రక్త పరీక్షలపై 50% డిస్కౌంట్, అల్ట్రాసౌండ్ స్కానింగ్ పై 50% డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు 9069313333 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.